ప్రజాశక్తి

శుక్రవారం 27 జనవరి 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఘనతంత్ర వేడుకలు

- వాడవాడలా జాతీయ జెండా ఆవిష్కరణ
- సర్వతోముఖాభివృద్ధికి సహకరించండి : విశాఖ, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లు మల్లికార్జున, రవి పట్టాన్‌శెట్టి
- ఆకట్టుకున్న శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు

జెండాకు సెల్యూట్ చేస్తున్న కలెక్టర్ మల్లికార్జున

విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. వాడవాడలా త్రివర్ణ పతాకం సగర్వంగా ఎగిరింది. పలుచోట్ల రాజ్యాంగ పీఠికలను పఠించారు. జిల్లా కేంద్రాల్లోనూ, జివిఎంసి ప్రధాన కార్యాలయంలోనూ జరిగిన వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనలు, శకటాలు ఆకట్టుకున్నాయి. సర్వతోముఖాభివృద్ధికి సహకరించాలని విశాఖ, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లు మల్లికార్జున, రవి పట్టాన్‌శెట్టి, జివిఎంసి కమిషనర్ రాజాబాబు, మేయర్ హరి వెంకటకుమారి తమ సందేశాల్లో పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖ) : 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విశాఖ పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్‌తో కలిసి పరేడ్‌ను వీక్షించి సాయుధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు జరుగుతున్న ప్రభుత్వ మిగతా 2లో..

విన్యాసాలతో ఆకట్టుకున్న విద్యార్థులు

మాట్లాడుతున్న అనకాపల్లి కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నినదిస్తున్న బివి.రాఘవులు, జెవి.సత్యనారాయణమూర్తి తదితరులు

రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్న బిజెపి

- రక్షణకు అందరూ ఉద్యమించాలి
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు
- విశాఖలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన గణతంత్ర దినోత్సవం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో : దేశ రాజ్యాంగాన్ని కేంద్రంలోని బిజెపి సర్కారు ధ్వంసం చేస్తోందని, ఇటువంటి తరుణంలో రాజ్యాంగ రక్షణ, దేశ స్వావలంబనకై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం విశాఖలోని ఎల్ఐసి భవనం సమీపానగల అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం, సిపిఐల ఆధ్వర్యాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, కిల్లో సురేంద్ర, జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, నాయకులు కుమార్, పద్మ, ఈశ్వరమ్మ, కెఎం.శ్రీనివాసరావు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

(ప్రధాన వార్త మెయిన్‌లో..)

విశాఖ డెయిరీ చైర్మన్‌గా ఆడారి ఆనంద్ కుమార్

▶ వార్త మెయిన్‌లో..

జనసేనలో చేరిన కందుల నాగరాజు

▶ వార్త 2లో..

రైతులకిచ్చిన హామీలను నెరవేర్చాలి

▶ వార్త 8లో..

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న రమాప్రభ

స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుందాం

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె.రమాప్రభ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వైజాగ్ స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వరంగ సంస్థలు ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పించేవిగా ఉన్నాయని, వాటిని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభ పిలుపునిచ్చారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణకు జివిఎంసి మిగతా 2లో..

హెటిరో పైపులైన్‌కు..

అడ్డదారిలో అనుమతులు

- ట్రిబ్యునల్‌ను లెక్కచేయని వైనం
- ఎన్‌జిటిని ఆశ్రయించనున్న మత్స్యకారులు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి)లో కేసు విచారణలో ఉండగా నక్కపల్లి వద్దగల హెటిరో డ్రగ్స్ కంపెనీకి రెండో పైపులైన్ అనుమతులు ఎలా వచ్చాయి ? పర్యావరణ ఉల్లంఘనలకు పాల్పడినట్లు ఎన్‌జిటి నియమించిన జాయింట్ కమిటీ నివేదిక ఇవ్వడంతో పాటు పర్యావరణ నష్టానికి రూ.6.94 కోట్లు విధించాలన్న కమిటీ సిఫార్సులను అనుమతులు ఇవ్వడానికి ముందు ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదు ? హెటిరో డ్రగ్స్ కంపెనీపై ఎన్‌జిటిలో కేసు వుందని తెలిసినా ఎపి కాలుష్య నియంత్రణ మండలి(ఎపిపిసిబి), ఎపి తీరప్రాంత నిర్వహణ సాధికారి సంస్థ (ఎపిసిజెడ్ఎంఎ) ఎందుకు మౌనందాల్చాయి ? కేసు నడుస్తుందని ఎపిపిసిబి, ఎపిసిజెడ్ఎంఎ చెప్పినా కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ పైప్‌లైన్‌కు అనుమతులిచ్చిందా ? తమకున్న రాజకీయ పలుకుబడితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలను తప్పుదోవ పట్టించి అనుమతులు తెచ్చుకుందా ?.. ఇలా అనేక ప్రశ్నలు మత్స్యకారుల నుంచి వ్యక్తమవుతున్నాయి. పర్యావరణ ఉల్లంఘనలకు హెటిరో కంపెనీ పాల్పడినట్లు ఎన్‌జిటి నియమించిన జాయింట్ కమిటీ నివేదిక సమర్పించిన దానిపై కేసు నడుస్తుండగా

కొత్తగా అనుమతులు ఇవ్వడానికి లేదని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ఎన్‌జిటిలోవున్న కేసు అంశాలు, దానిపూర్వపరాలు ఇఎసి దృష్టికి తీసుకెళ్లలేదని తెలుస్తోంది. వాస్తవాలు దాచిపెట్టి, ఇఎసిని తప్పుదోవ పట్టించి పైప్‌లైన్ అనుమతులు తెప్పించుకుందన్న బలమైన ప్రచారం జరుగుతున్న మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

అడ్డదారిలో అనుమతులు

నేపథ్యంలో మత్స్యకారులు ఎన్‌జిటిని ఆశ్రయించడానికి సమాయత్తమవుతున్నారు.

కంపెనీ రసాయన వ్యర్థ జలాలు సముద్రంలోకి విడిచిపెట్టడంతో చేపల వేటలేక జీవనోపాధి పోయిందని, రెండో పైపులైన్‌కు అనుమతులు ఇవ్వొద్దని 2021 డిసెంబరు ఒకటి నుంచి నక్కపల్లి మండలం రాజయ్యపేట, బోయపాడు, పెదతీనార్ల, చినతీనార్ల, దొండవాక, అమలాపురం, డిఎల్‌పురం, బంగారయ్యపేట మత్స్యకారులు శాంతియుతంగా ఆందోళన చేస్తూనే, మరోవైపు ఎన్‌జిటిలో కేసు వేశారు. ఈ కేసు విచారణలో వుండగా రెండో పైప్‌లైన్‌కు అనుమతులు రావడాన్ని సవాల్ చేస్తూ ఎన్‌జిటిని ఆశ్రయించనున్నారు. అనుమతులు ఇచ్చిన నెల రోజుల్లో ఎన్‌జిటికి ఫిర్యాదుచేసే అవకాశముండడంతో మత్స్యకారులు ఎన్‌జిటి దృష్టికి తమకు జరిగిన అన్యాయాన్ని తీసుకెళ్లడానికి సిద్ధపడుతున్నారు. పైప్‌లైన్ అనుమతుల కోసం హెటిరో కంపెనీ తప్పుడు సమాచారం ఇచ్చినట్లు రుజువైతే రెండో పైప్‌లైన్ అనుమతులను రద్దు చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం చర్యలు తీసుకోవడానికి అవకాశముందని ఓ న్యాయ నిపుణుడు చెప్పారు.

వ్యర్థాల విడుదల పరిమాణం పెంచి రెండో పైప్‌లైన్ అనుమతులు అమల్లోకి వస్తే మత్స్యకారులకు మరింత నష్టం జరగనుంది. చేపల వేటపై ఆధారపడి బతుకుతున్న మత్స్యకారులకు సముద్రపు ఒడ్డుకు సమీప దూరంలో చేపలు దొరికే అవకాశం తక్కువని నిపుణులు చెబుతున్నారు. 4,522.44 మీటర్ల పొడవున హెటిరో రెండో పైప్‌లైన్ ఏర్పాటు చేయనుంది. దీంట్లో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సిఆర్‌జెడ్) పరిధిలో 3,244.85 మీటర్లు, సాధారణ ప్రాంతంలో 1277.59 మీటర్లలో పైప్‌లైన్ వేయనుంది. అందులో భాగంగా సిఆర్‌జెడ్ -4 ఎ కింద సముద్రపు మామూలు అలల నుంచి సముద్రపు లోపలకు 1930.64 మీటర్ల పైప్‌లైన్ ఏర్పాటు చేయడం వల్ల మత్స్య సంపద నాశనమవుతుందని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పైపులైన్ అనుమతులు రద్దు చేయాలి

హెటిరో డ్రగ్స్ కంపెనీకి ఇచ్చిన రెండో పైప్‌లైన్ అనుమతులు వెంటనే రద్దు చేయాలి. మత్స్యకారుల ఉపాధి దెబ్బతింటున్నందున రెండో పైప్‌లైన్ వేయొద్దని 419 రోజులుగా ఆందోళన జరుగుతోంది. ఎన్‌జిటిలో కేసు వుండగా కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖ అనుమతులు ఇవ్వడం న్యాయం కాదు. పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించి, మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీస్తున్నాయి. పోరాటాలతో రెండో పైప్‌లైన్‌ను అడ్డుకుంటాం.

ఎం.అప్పలరాజు,
సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

ఎన్‌జిటికి వెళతాం

హెటిరో డ్రగ్స్‌కు రెండో పైప్‌లైన్‌కు అనుమతులు ఇవ్వడం అన్యాయం. ఆందోళన కొనసాగిస్తాం. ప్రభుత్వ నిర్ణయాలు నిరంకుశంగా ఉన్నాయి. హెటిరోపై ఎన్‌జిటిలో కేసు వుండగా పైప్‌లైన్‌కు అనుమతులు ఇవ్వడం సరికాదు. జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేస్తాం.

- వాసుపల్లి నూకరాజు,
మత్స్యకార నాయకుడు

స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుందాం

గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలు గురువారానికి 665వ రోజుకు చేరాయి. దీక్షల్లో శ్రామిక మహిళలు కూర్చున్నారు. తొలుత గణతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి దీక్షా శిబిరాన్ని రమాప్రభ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి ఏకైక భారీ పరిశ్రమ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ అని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో, ఉపాధి కల్పనలో స్టీల్‌ప్లాంట్ ఎంతో కీలకపాత్ర పోషించిందన్నారు. ఈ కర్మాగారం అనేక మంది త్యాగాలతో ఏర్పడిందని గుర్తు చేశారు. ఉద్యమం ద్వారా ఏర్పడిన స్టీల్‌ప్లాంట్‌ని ప్రైవేట్‌పరం చేస్తామని సరిగ్గా రెండేళ్ల క్రితం మోడీ ప్రభుత్వం ప్రకటన చేసిందన్నారు. అప్పటి నుంచి పలుమార్లు స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేసి తీరుతామని బరితెగించి ప్రకటనలు చేస్తుంటే, విశాఖపట్నంలోని బిజెపి ఎమ్మెల్సీ మాధవ్ ఏమాత్రమూ నోరు మెదపడం లేదని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ప్రజల ఆస్తులను, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధంగా విధానాలు అవలంబించిందన్నారు. ఎక్కడా ఒక్క పరిశ్రమను కూడా నెలకొల్పలేదని తెలిపారు.

స్టీల్‌ప్లాంట్ ఉద్యమాన్ని కులం, మతం ప్రాతిపదికగా బలహీనపరచడానికి కుట్రలు పన్నినా, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. ప్రభుత్వ రంగం వల్లే దేశాభివృద్ధి జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సంస్థల వల్ల విశాఖపట్నంలో శ్రామిక మహిళల సంఖ్య, స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య పెరిగిందన్నారు. అటువంటి స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కో - కన్వీనర్ కుమార్ మంగళం, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కో - కన్వీనర్ పి.మణి, నాయకులు పద్మ, మేరీ, మంగశ్రీ, రత్నం, ముత్యాలమ్మ, సిఐటియు నాయకులు బి.జగన్, వి.కృష్ణారావు, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) రాష్ట్ర అధ్యక్షులు కె.అప్పలనాయుడు, పిఎన్‌ఎం నాయకులు గుర్రం రమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనతంత్ర వేడుకలు

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న కమిషనర్, మేయర్

(మొదటి పేజీ తరువాయి..) అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ వివరించారు. తదుపరి వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలను తిలకించారు. వివిధ పాఠశాలల విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు, పరేడ్‌లో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను తిలకించి అర్హులైన లబ్ధిదారులకు పరికరాలతో పాటు పిఎమ్‌ఎమ్‌ఎస్‌వై పథకం కింద 18 మంది మత్స్యకారులకు 40 శాతం సబ్సిడీతో ఐస్ బాక్స్‌తో కూడిన ద్విచక్ర వాహనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ కెయస్.విశ్వనాథన్, డిసిపి సుమిత్ గరుడ్, విఎమ్‌ఆర్‌డిఎ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, శాసనమండలి సభ్యులు మాధవ్, వరుదు కళ్యాణి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డిఆర్ఒ శ్రీనివాసమూర్తి, ఆర్‌డిఒ హుస్సేన్ సాహెబ్ పాల్గొన్నారు.

అనకాపల్లి ప్రతినిధి : జిల్లా సమగ్ర, సర్వతోముఖాభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలు, పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి విజ్ఞప్తి చేశారు. ఎన్‌టిఆర్ మైదానంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 424 విలేజ్ హెల్త్ క్లీనిక్‌ల ద్వారా ఫ్యామిలీ ఫిజిషియన్ సేవలు అందిస్తున్నామన్నారు. 2,242 మంది ఉపాధ్యాయులు, 16,499 మంది విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లను పంపిణీ చేశామన్నారు. జగనన్న కాలనీలో 695 లేఅవుట్లకు 595 లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణం కోసం రూ.10.93 కోట్లతో తాత్కాలికంగా నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సమీకృత సేద, వ్యవసాయ పరివర్తన ప్రాజెక్టు కింద 25 చెరువు పనులకు రూ.33.46 కోట్లు మంజూరైందన్నారు. ఈ పనులు పూర్తయితే 7,232 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, వైఎస్ఆర్ (పట్టణ) బిఎల్‌సి పథకం కింద మంజూరైన 56,254 గృహాలకు 8,250 పూర్తయ్యాయన్నారు. వైఎస్ఆర్ గ్రామీణ పథకం కింద మంజూరైన 4,401 గృహాలకు 101 గృహాల నిర్మాణం పూర్తయిందని, మిగిలిన గృహాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. రూ.533 కోట్లతో ఆరు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలతో కూడిన 6,184 గృహాలను ఎపి టిడ్కో నిర్మిస్తోందన్నారు. 67 జగనన్న కాలనీల్లో 1143 గృహాలకు విద్యుదీకరణపనులు పూర్తయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి గౌతమి శాలి, జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జివిఎంసిలో..

ఎంవిపి.కాలనీ : జివిఎంసిలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. కమిషనర్ రాజాబాబు, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కమిషనర్ పి.రాజాబాబు జివిఎంసి ప్రగతి నివేదికను వివరించారు. విశాఖ నగరంలో మంచి పర్యావరణం, ఆహ్లాదకరమైన వాతావరణం ప్రజలకు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. పలు విభాగాల్లో పనితీరును సమీక్షించారు. ఉత్తమ సేవలందించిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందించారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

ఒకేచోట కలుసుకున్న విద్యార్థులు

సందడిగా పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : 1973 నేవల్ బాయ్స్ ఎంట్రీ బ్యాచ్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు గురువారం ఐఎన్ఎస్ సర్కార్‌లో ఘనంగా జరిగాయి. అక్కడే జరిగిన గణతంత్ర వేడుకలను వారు వీక్షించారు. తూర్పు నౌకాదళ వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాస్‌గుప్తాను కలిశారు

విజయనగరం మహారాజా హైస్కూల్‌లో 1982-83లో పదో తరగతి చదివిన గొర్తి వాసుదేవరావు, గ్రంధి నాగేశ్వరరావు, వుల్లి కృష్ణమూర్తి తదితరులు గురువారం ఒకేచోట కలుసుకున్నారు. ఎంఆర్ కళాశాల వీరి అపూర్వ కలయికకు వేదికైంది. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సాంబశివరావుతో పాటు ఆ పాఠశాలలో అప్పటి ఉపాధ్యాయులుగా ఉన్న పది మందిని సన్మానించారు. నాటి విద్యార్థుల్లో ఎక్కువ మంది విశాఖలో స్థిరపడినట్టు నిర్వాహకులు తెలిపారు.

జనసేనలో చేరిన కందుల నాగరాజు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : దక్షిణ నియోజకవర్గంలోని 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు గురువారం జనసేన పార్టీలో చేరారు. ఇక్కడ నుంచి విజయవాడ వెళ్లి అక్కడ జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ను కలిసి పార్టీ కండువా కప్పుకున్నారు. 2021 మార్చి రెండో వారంలో జరిగిన జివిఎంసి ఎన్నికల్లో 32వ వార్డు నుంచి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసేందుకు నాగరాజు టికెట్ ఆశించగా దక్కలేదు. దీంతో ఆయన ఇండిపెండెంట్‌గా పోటీ చేసి అప్పటి వైసిపి అభ్యర్థి మూలే రామిరెడ్డిపై 1136 ఓట్ల తేడాతో విజయం సాధించారు. నాగరాజుకు 3526 ఓట్లు లభించగా, వైసిపికి 2390 ఓట్లు, టిడిపి అభ్యర్థి పంపాన రాజ్యలక్ష్మికి 1171 ఓట్లు, జనసేన అభ్యర్థి తెలుగు అర్జున్‌కు 331 ఓట్లు లభించాయి. ఎన్నికల అనంతరం నాగరాజు వైసిపిలో చేరారు. ఇప్పుడు ఆయన జనసేన టికెట్‌పై దక్షిణ నియోజవర్గం నుంచి శాసనసభకు పోటీ చేయాలని భావిస్తున్నారు. అయితే ఇదే నియోజకవర్గం నుంచి మత్స్యకార సామాజిక తరగతికి చెందిన డాక్టర్ మూగి శ్రీనివాసరావు జనసేన పార్టీ తరపున పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పుడు జనసేన టిక్కెట్ ఎవరికి దక్కుతుంది అనేది తెలియాల్సి ఉంది. 2019 ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా మత్స్యకార సామాజిక తరగతికి చెందిన గంపల గిరిధర్ పోటీ చేశారు. అప్పట్లో ఆయనకు సుమారు 18 వేలకుపైగా ఓట్లు లభించాయి. ఆ తర్వాత ఆయన జనసేన పార్టీకి దూరంగా ఉంటూ వచ్చారు. ఈ నియోజకవర్గ నుంచి 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన సిట్టింగ్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ గెలుపొందిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి రావడంతో ఆయన వైసిపిలో చేరారు.

సిఐకి ఉత్తమ సేవా పురస్కారం

ప్రజాశక్తి -మధురవాడ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ పోలీస్ అవార్డును పిఎం పాలెం సిఐ వై.రామకృష్ణ విశాఖ కలెక్టర్ ఎ.మల్లికార్జున ద్వారా అందుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు.

IN THE HON'BLE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE, AT: VISAKHAPATNAM
I.A. 235/2021, I.A. 46/2019 in O.S.1667/2015

Between :
Pitta Balaram
..Petitioner/Plaintiff
And
Pureddy Kameswari
...Respondent/Defendant

NOTICE

To,
The Respondent :
Vajja Surya Narayana, W/o. Pydireddy, Hindu, aged about 39 years,R/at.D.No.46-3-37, Kummari Veedhi, Dondaparthy, Visakhapatnam.

Please take notice that the above named petitioner/plaintiff has instituted the above case against you and the matter stands posted to **30-01-2023** for your appearance, on that day at **10:30 A.M.,** you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence and necessary orders will be passed.

(By Order of the Hon'ble Court)
SURAMPUDI SRINIVASA RAO
S. RAVI VARMA,
Advocates, Visakhapatnam.
Cell: 9849362601.

మహారాజశ్రీ పార్వతీపురం చైర్మన్ ఆక్సిడెంట్ క్లెయిమ్ ట్రిబ్యునల్ రెండవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో
MVOP 58/2022

బిట్వీన్ :-
బడ్డీ పార్వతి .... పిటిషనర్
And :-
జల్లేపల్లి భరత్ కుమార్ మరియు ఇతరులు..
.....రెస్పాండెంట్స్.

To
R 2 :- M/s లేస్సి అట్లాస్ కోప్ కో (ఇండియా) లిమిటెడ్. రిప్రజెండెడ్ బై పి. ధనబాలకృష్ణ R/o 39-33-71, MIG 120, మాధవధార, ఉడా కాలనీ, విశాఖపట్నం-530007.

పై నెంబర్ కేసులో రెస్పాండెంట్ అయిన మీరు **తేదీ-01-02-2023**దిన నాడు పైన తెలిపిన కోర్టులో **ఉదయం10.30 గంటల**కు మీరు గాని, మీ తరపున ప్లీడర్ ద్వారా గాని స్వయంగా హాజరు కావలెను లేనిచో మీ పరోక్షముగా తీర్పు-/ పై వ్యాజ్యము చేయబడును.

కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
ఇట్లు
సుర్ల కృష్ణ
M.A.,M.A.,LLB
వాది తరుపు న్యాయవాది
సెల్:-9849757416
dt:-27-01 -2023
పార్వతీపురం.

మహారాజశ్రీ పార్వతీపురం చైర్మన్ ఆక్సిడెంట్ క్లెయిమ్ ట్రిబ్యునల్ రెండవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో
MVOP 59/2022

బిట్వీన్: -
గడిదేశి పాపమ్మ .... పిటిషనర్
And : -
జల్లేపల్లి భరత్ కుమార్ మరియు ఇతరులు..
.....రెస్పాండెంట్స్.

To
R 2 :- M/s లేస్సి అట్లాస్ కోప్ కో (ఇండియా) లిమిటెడ్. రిప్రజెండెడ్ బై పి. ధనబాలకృష్ణ R/o 39-33-71, mig 120, మాధవధార, ఉడా కాలనీ, విశాఖపట్నం-530007.

పై నెంబర్ కేసులో రెస్పాండెంట్ అయిన మీరు **తేదీ-01-02-2023**దిన నాడు పైన తెలిపిన కోర్టులో **ఉదయం10.30 గంటల**కు మీరు గాని, మీ తరపున ప్లీడర్ ద్వారా గాని స్వయంగా హాజరు కావలెను లేనిచో మీ పరోక్షముగా తీర్పు-/ పై వ్యాజ్యము చేయబడును.

కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
ఇట్లు
సుర్ల కృష్ణ
M.A.,M.A.,LLB
వాది తరుపు న్యాయవాది
సెల్:-9849757416
dt:-27-01 -2023
పార్వతీపురం.



ఆనంద్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కాశీ విశ్వనాథం

విశాఖ డెయిరీ చైర్మన్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-సీతమ్మధార : విశాఖ డెయిరీ చైర్మన్‌గా నియమితులైన ఆడారి ఆనంద్ కుమార్‌ను వైసిపి సీనియర్ నాయకులు బొడ్డేటి కాశీ విశ్వనాథం గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆనంద్‌కుమార్‌ను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

పేదలకు చీరల పంపిణీ

ప్రజాశక్తి-ఆనందపురం : ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యాన పేదలకు చీరలు, దుప్పట్లు గురువారం పంపిణీ చేశారు. ఆనందపురం మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ యునైటెడ్ కలాం ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, సంఘం సలహాదారు మమ్ముల తిరుపతిరావు, సంఘం నాయకులు పి.కనకారావు, కడగల నారాయణరావు, పడాల రామకోటేశ్వరరావు, పి.సుధాకరరెడ్డి, రఘు, అశ్విని పాల్గొన్నారు.

బాలల హక్కులకు ప్రాధాన్యం

ప్రజాశక్తి -భీమునిపట్నం : బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ అధిక ప్రాధాన్యం ఇవ్వాలని బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కె.అప్పారావు పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న పలు ప్రభుత్వ బాలికల గురుకుల, సాంఘిక సంక్షేమ, బిసి సంక్షేమ బాలికల వసతి గృహాలను గురువారం ఆయన పరిశీలించారు. మెనూ అమలు, వసతులు, వసతి గృహ ఆవరణ, తాగు నీటి సదుపాయం, మరుగుదొడ్లు, స్నానపు గదులు, విద్యుత్ సదుపాయం ఏ మేరకు అందుబాటులో ఉన్నవీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఒ ఎం.శ్రీదేవి, వసతి గృహాల సంక్షేమ అధికారులు, ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి -భీమునిపట్నం : ప్రాధాన్యతా క్రమంలో సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. జివిఎంసి మూడో వార్డు పరిధి ఎగువపేటలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తాగునీటి సమస్య ఉందని స్థానిక గొల్లవీధి ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కాల్వల్లో ప్రతి రోజూ పూడిక తొలగించాలని కోరారు. ఎన్‌టిఆర్ కాలనీలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ బొడ్డేపల్లి రాము, జివిఎంసి కో-ఆప్షన్ సభ్యులు కొప్పల ప్రభావతి, పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు, మాజీ కౌన్సిలర్ కె.ఎల్లాజీ, వైసిపి నాయకులు జి మధునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఆర్‌టిఒగా జయ ప్రకాష్

ప్రజాశక్తి-గాజువాక : గాజువాక ఆర్‌టిఒ వి.జయప్రకాష్ ఉత్తమ ఆర్‌టిఒగా కలెక్టర్ మల్లికార్జున ద్వారా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

రక్త దాతలకు మెమొంటోలు అందజేస్తున్న మంత్రి అమర్‌నాథ్, ఆడారి ఆనంద్ కుమార్

ప్రజాశక్తి -ములగాడ : పీవీఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గురువారం 60వ వార్డు పరిధి శ్రీహరిపురం గుల్లలపాలెం క్రీడా మైదానం వద్ద ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, పశ్చిమ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనందకుమార్, జీవీఎంసీ కో - ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరావు తదితరులు ప్రారంభించారు. ముందుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా వారు మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేసారు. అనంతరం రక్తదాతలకు ధ్రువీకరణపత్రాలు, మెమొంటోలను అందజేశారు. ఏటా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసి రక్తాన్ని సేకరించి ఎన్నో అవార్డులను సాధిస్తూ ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందుతున్న పీవీఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, 60వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ పీవీ సురేష్ కు, ట్రస్టు సభ్యులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ మరిన్ని అవార్డులు, రివార్డులను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ఫౌండర్ డాక్టర్ పీవీ సురేష్, స్థానిక కార్పొరేటర్లు గుండపు నాగేశ్వరరావు, గులివిందల లావణ్య, పుర్రే పూర్ణశ్రీ, కొణతాల సుధ, బల్ల లక్ష్మణరావు, గల్లా చిన్నా, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి, పుర్రే సురేష్ యాదవ్, 58వ వార్డు వైసిపి అధ్యక్షులు గులివిందల కృష్ణ, వార్డుల కన్వీనర్లు దాడి సత్యనారాయణ, రేవళ్ళ సత్యనారాయణ, దొడ్డి కిరణ్, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు మజ్జి సోమేష్, బలిరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందిస్తున్న ప్రసాదరావు

నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి-పెందుర్తి : ఇండో హ్యూమన్ రైట్స్ కేర్ నేషనల్ చైర్మన్ రాజాన ప్రసాదరావు ఆధ్వర్యాన ప్రేమ సమాజంలో కుష్టి వ్యాధి గ్రస్తులకు మందులు, కాటన్ బ్యాండేజ్, హైడ్రోజన్ పెరాక్సైడ్, మాస్కులు, శానిటైజర్లు, పండ్లు, 25 కిలోల బియ్యం తదితర నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజాన ప్రసాదరావు మాట్లాడుతూ, మానవ హక్కుల పరిరక్షణకు తన వంతుగా పోరాడతానని చెప్పారు. సంస్థ ఆధ్వర్యాన దేశవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.రాజు, ట్రెజరర్ ఆర్.విజయ, జాయింట్ ట్రెజరర్ వరలక్ష్మి, ఉమెన్ వైస్ ప్రెసిడెంట్ పి.హేమలత, జాయింట్ సెక్రటరీ ఆర్ రిషిత పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి కొనుగోలుకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం, మజ్జిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు క్రీడాసామగ్రి కొనుగోలు నిమిత్తం స్థానిక ఎంపిటిసి సభ్యులు మజ్జి శ్రీనివాసరావు తన సొంత నిధులు రూ.10 వేలు అందజేశారు. మజ్జిపేట సర్పంచ్ మజ్జి సూరినాయుడు, మాజీ సర్పంచ్ మజ్జి వెంకట రావుతో కలిసి గురువారం హైస్కూల్ హెచ్‌ఎం పి.ఉషారాణికి నగదు అందజేశారు. దాతలకు హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయులు వి.బాలాజీ తదితరులు అభినందించారు.

నేరాలు ఘోరాలు

గాదిగుమ్మి జలపాతంలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని కృష్ణదేవిపేట సమీపంలోని గాదిగుమ్మి జలపాతంలో పడి ఒకరు మృతి చెందారు. విశాఖ జిల్లా వేపగుంట వద్ద గల పురుషోత్తపురంకు చెందిన రిటైర్డు డాక్‌యార్డు ఉద్యోగి మంతిన సుబ్బిరాజు(41) బుధవారం రాత్రి నర్సీపట్నంలోని తన బంధువుల ఇంట్లో వివాహానికై భార్య, పిల్లలు, ఒక స్నేహితునితో కలిసి హాజరయ్యారు. వివాహం అనంతరం గురువారం ఉదయం కేడిపేట సమీపంలోని గాదిగుమ్మి జలపాతానికి వీరంతా కలిసి వచ్చి జలపాతంలో స్నానాలు చేశారు. అనంతరం భార్య, పిల్లలు, స్నేహితుడు ఒడ్డుకు చేరుకోగా సుబ్బరాజు మాత్రం జలపాతం మధ్యలో రాతిబండలపై నిలబడి ఒడ్డున ఉన్న స్నేహితుడిని ఫొటోలు తీయమని కోరాడు. దీంతో స్నేహితుడు ఫొటోలు తీస్తున్న సమయంలో రాతిబండ జారి జలపాతంలోకి సుబ్బరాజు పడిపోయాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీశారు.

ఆటో బోల్తా : పలువురికి గాయాలు

ప్రజాశక్తి-నక్కపల్లి: మండలంలోని సిహెచ్ లక్ష్మీపురం వద్ద గురువారం ఆటో బోల్తా పడిన ఘటనలో ఆరుగురు ప్రయాణికులు గాయపడ్డారు. చినతీనార్ల నుండి ఆటోలో 9 మంది ప్రయాణికులు అడ్డురోడ్డు బయలుదేరి వస్తున్నారు. సిహెచ్ లక్ష్మీపురం వద్ద వచ్చే సరికి ఆటో బోల్తా పడటంతో ఆటోలో ప్రయాణిస్తున్న కె.లక్ష్మి, ఎరిపల్లి సింహాచలం, అప్పలనర్స, కే.దేముడమ్మ, డి సత్యవతి, కె.మాతయ్య, ఆటో డ్రైవర్ అంజి ప్రమాదంలో గాయపడ్డారు. బాధితులను స్థానిక సిహెచ్‌సికి తరలించారు.

విద్యార్థిని ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి 4వ వార్డు కాపులుప్పాడలోని చైతన్య కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని అన్షు యాదవ్ (17) బుధవారం ఆత్మహత్య చేసుకున్న ఘటనపై ఎపి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు 48 గంటల్లోగా నివేదిక ఇవ్వాలని కమిషన్ సభ్యులు గొండు సీతారాం స్థానిక పోలీసులను గురువారం ఆదేశించారు. విద్యార్థిని అనారోగ్యంతో ఉన్నారా? కళాశాలలో ఉపాధ్యాయులు ఏమైనా ఒత్తిడిని కల్పించారా?, క్రమశిక్షణ పేరుతో గానీ, మార్కుల సాధన పేరుతో గానీ దండన వంటి చర్యలు ఏవైనా తీసుకున్నారా? ఏదైనా వ్యక్తి గత విషయమైఆత్మహత్యకు పాల్పడ్డారా అనే కోణంలో దర్యాప్తు జరిపి నివేదిక అందించాలని కోరారు. నివేదిక ఆధారంగా చర్యలకు ప్రభుత్వానికి సిఫారసు చేయనున్నట్లు సీతారాం తెలిపారు.

వాడవాడలా రిపబ్లిక్‌డే వేడుకలు

ఎండాడలో 1600 అడుగుల జెండాతో ర్యాలీ

ఎండాడలో భారీ జెండాతో ర్యాలీ

మధురవాడ : ఎండాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యాన 1600 అడుగుల పొడవైన భారీ జాతీయ జెండాతో ఎన్‌సిసి విద్యార్థులు, ఉపాధ్యాయులు, వార్డు కార్పొరేటర్ నొడగల అప్పారావు, నాయకులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో శ్రీనివాసరావు, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సూర్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యాన పిల్లలకు బహుమతులు అందించారు.

జనసేన ఎండాడ కార్యాలయంలో పార్టీ భీమిలి ఇన్‌ఛార్జి డాక్టర్ సందీప్ పంచకర్ల జెండా ఆవిష్కరించారు.

సిఐటియు, బాపూజీ యువజన సంఘం ఆధ్వర్యాన బాపూజీనగర్‌లోని బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. సిఐటియు జోన్ ప్రధాన కార్యదర్శి పి.రాజ్‌కుమార్, యువజన సంఘం నాయకులు జెండాను ఆవిష్కరించారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు డి.సింహాచలం, డి.రవి, టి.సిరిబాబు, ఎల్.ప్రసాద్, బి.లక్ష్మీనారాయణ, కె.సురేంద్ర, పాల్గొన్నారు. నగరంపాలెం ఆటో స్టాండ్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో పి.రాజుకుమార్, డి.రవి, కె.రాజు, బి.బంగార్రాజు పాల్గొన్నారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జాతీయ పతాకాన్ని ఛాన్సలర్ ప్రొఫెసర్ వీరేంద్రసింగ్ చౌహన్ ఎగురవేశారు. కార్యక్రమంలో గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవటం, ప్రో-వైస్ ఛాన్సలర్లు పాల్గొన్నారు.

పద్మనాభం : పద్మనాభంలోని ఎంపిడిఒ, తహశీల్దార్, విద్యుత్, పోలీసుస్టేషన్ తదితర ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నిర్వహించిన ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

కంచరపాలెం : 56వ వార్డు పరిధి రామ్మూర్తి పంతులుపేట గ్రామంలో బిజెపి రాష్ట్ర ఒబిసి నాయకులు దాసరి శివశంకరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా యల్లపు నరసింహారావు ఆధ్వర్యాన పేద పిల్లలకు పుస్తకాలు, పలకలు పంపిణీచేశారు.

53వ వార్డు పరిధి ప్రిన్స్ అపార్ట్‌మెంట్ పక్కన ఉన్న గాంధీ విగ్రహం వద్ద కార్పొరేటర్ బర్కత్ అలీ జెండా ఎగురవేశారు.

సింహాచలం: జివిఎంసి 98వ వార్డు పరిధి సింహాచలం దేవస్థానం పరిపాలన విభాగంలో, అడవివరం గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో, అడవివరం సహకార పరపతి సంఘం ఆవరణలో జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలోకర్రి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

గాజువాక : గాజువాకలోని జివిఎంసి జోనల్ కార్యాలయంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జోనల్ కమిషనర్ సింహాచలం పాల్గొన్నారు. చైతన్య మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ చంద్రిక మహాలక్ష్మి, విజ్ఞాన్ హైస్కూల్‌లో ప్రిన్సిపల్ పర్వీన్ పతాకాలను ఎగురవేశారు. షీలానగర్ అప్ కీపింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో రాజు, వై.సత్యవతి, జి.సుబ్బారావు, సుబ్బరాజు, శ్రీను నాయుడు పాల్గొన్నారు.

నిర్మల ఇంగ్లీషు మీడియం పాఠశాలలో పతాకాన్ని ఎగురవేస్తున్న ప్రిన్సిపల్ సిస్టర్ జూలియట్

వడ్లపూడిలోని నిర్మల ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ప్రిన్సిపల్ సిస్టర్ జూలియట్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

కూర్మన్నపాలెంలోని న్యూ హారిజన్ స్కూల్లో ప్రిన్సిపల్ దేముడు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

కూర్మన్నపాలెంలోని న్యూహారిజన్ పాఠశాలలో స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణలతో హాజరైన విద్యార్థులతో ప్రిన్సిపల్ దేముడు

ఘనంగా గణతంత్ర వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

విశాఖ జిల్లా వ్యాప్తంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాలను ఎగురవేసి దేశభక్తిని చాటారు.

ములగాడ: హెచ్‌పిసిఎల్‌లో...

హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ విశాఖ రిఫైనరీలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రత్నరాజ్ జెండాను ఎగరవేశారు. డైరెక్టర్ రత్నరాజు మాట్లాడుతూ, సంస్థ అభివృద్ధికి ఉద్యోగులందరూ పాటుపడాలని కోరారు. సిజిఎం కె.నాగేష్ మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యం తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం ఉద్యోగుల పిల్లలచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సిజిఎంస్ సీనియర్ మేనేజర్లు, అన్ని విభాగాల ఉద్యోగులు వారి కుటుంబీకులు హాజరయ్యారు.

ప్రకాష్‌నగర్ శాఖా గ్రంథాలయం ఆవరణలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సుంకర చలపతిరావు, కె.సత్తిరాజు, బి.సత్యానందం, గ్రంథాలయాధికారి అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయాదేవి, ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి పాల్గొన్నారు.

భీమునిపట్నం : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఎగుర వేశారు. టిటిడి చైర్మన్, ఉత్తరాంధ్ర జిల్లాల వైసిపి కో-ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు. సుమారు వేయి అడుగుల జాతీయ పతాకాన్ని చేతబూని ఎన్‌సిసి కేడెట్లు, విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర కుమార్, బడిగింటి నీలకంఠం, వానపల్లి సత్య, పిట్టా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయం, ఎంపిడిఒ, తహసీల్దార్ కార్యాలయాల్లో జెడ్పీ బొడ్డేపల్లి రాము, పి.వెంకటరమణ, కోరాడ వేణుగోపాల్ జాతీయ పతాకాలను ఎగుర వేశారు.

భీమిలి మండలం, సింగనబంద పంచాయతీ కృష్ణంరాజు పేట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, జివిఎంసి రాయిపాలెం ఉన్నత పాఠశాల, చిట్టివలస, చిప్పాడ, మజ్జి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్‌పిటిసి సభ్యులు గాడు వెంకటప్పడు, సర్పంచ్ గాడు వెంకట నారాయణ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మజ్జిపేటలో స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం చేశారు.

ఆనందపురం : ఆనందపురం తహశీల్దార్, ఎంపిడిఒ, పోలీస్‌స్టేషన్ తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా సంస్థల అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో తహశీల్దార్ లోకవరపు రామారావు, ఎంపిడిఒ లవరాజు, సిఐ రామచంద్రరావు, ఎస్సై నరసింహమూర్తి పాల్గొన్నారు. ఆనందపురం ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ చందక లక్ష్మి, షినగం చిన్నరామారావు, తర్లువాడ గ్రామంలో సర్పంచ్ బిఆర్‌బి నాయుడు, బిపి కల్లాల్లో జరిగిన కార్యక్రమం సర్పంచ్ కోన పైడిరాజు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆరిలోవ : విశాఖ కేంద్ర కారాగారంలో రాష్ట్ర జైళ్ళశాఖ ఐజి డాక్టర్ ఇండ్ల శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రకారాగారం పర్యవేక్షణాధికారి ఎస్.రాహుల్, అదనపు పర్యవేక్షణాధికారి వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూపరింటెండెంట్ రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

విమ్స్‌లో : విమ్స్ ఆసుపత్రిలో డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన సిబ్బందికి మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంఒ డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ కృష్ణప్రియ పాల్గొన్నారు.

శ్రీకృష్ణాపురంలోని డాక్టర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపల్ ఫ్లోరెన్స్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌లో : ఉక్కునగరం టౌన్‌షిప్‌లోనిత్రిష్ణ గ్రౌండ్స్‌లో స్టీల్‌ప్లాంట్ సిఎండి అతుల్ భట్ జాతీయ జెండాను ఎగురవేశారు. సిఐఎస్‌ఎఫ్ జవాన్ల వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అతుల్ బట్ మాట్లాడుతూ, రికార్డు ఉత్పత్తిని సాధించడానికి కలిసి పనిచేసినందుకు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో అనేక అవార్డులను గెలుచుకున్నందుకు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. సిఐఎస్‌ఎఫ్ డాగ్ స్క్వాడ్

మాట్లాడుతున్న రైల్వే డిఆర్‌ఎం అనుప్ సత్పతి

ప్రదర్శన, ప్రత్యేక కమాండోలు రైఫిల్ రిఫ్లెక్టివ్ షూటింగ్‌లో తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్లు వివి.వేణుగోపాల్, డికె.మహంతి, ఎకె.బాగ్చి తదితరులు పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : ప్రభుత్వ రంగ సంస్థల్లోనూ, విద్యాలయాల్లోనూ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

వాల్తేరు రైల్వే డివిజన్‌లో..

వాల్తేర్ రైల్వే ఫుట్‌బాల్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో డివిజనల్ రైల్వే మేనేజర్ అనుప్ సత్పతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగం గొప్పతనాన్ని గుర్తు చేశారు. సవాళ్లు ఎదురైనా వాల్తేరు డివిజన్ అన్ని విభాగాల్లో నిలకడగా రాణించి గత రికార్డులను బద్దలు కొడుతోందని తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ శాఖలకు డిఆర్‌ఎం నగదు పురస్కారాలను ప్రకటించారు. కార్యక్రమంలో మనోజ్ కుమార్ సాహూ, సుధీర్ కుమార్ గుప్తా పాల్గొన్నారు

తూర్పు నాకాదళంలో..

ఐఎన్‌ఎస్ సర్కార్ పరేడ్ మైదానంలో జరిగిన వేడుకల్లో తూర్పు నౌకాదళ చీఫ్ వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాస్‌గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాథమిక విధులకు కట్టుబడి దేశాభివృద్ధికి సహకరించాలన్నారు.

పలుచోట్ల

ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో జరిగిన వేడుకల్లో ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు జాతీయ జెండా ఎగురవేసి ఉద్యోగులనుద్దేశించి ప్రసంగించారు. శ్రీ వివేకానంద విద్యా నికేతన్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ద్రోణంరాజు శ్రీవత్సవ, ప్రిన్సిపాల్ కెఎస్‌ఎన్.మూర్తి, శాంతినికేతన్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో జేడీ ఫౌండేషన్ కన్వీనర్ ప్రియాంక దండి, స్కూల్ కరస్పాండంట్ చంద్రకళ, ప్రిన్సిపాల్ షానుముఖ్ పాల్గొన్నారు. కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ అక్కయ్యపాలెం ప్రధాన కార్యాలయంలో జరిగిన వేడుకల్లో బ్యాంకు వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరు రఘునాధరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బ్యాంకు వైస్ ఛైర్మన్ కె.రాంబాబు, బ్యాంకు డైరెక్టర్, మాజీ ఎమ్మెల్సీ రేవు రత్నకుమారి, ముఖ్యకార్యనిర్వాహణాధికారి కె.శ్యామ్‌కిషోర్ పాల్గొన్నారు. వైసిపి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో శ్రీ కనక మహాలక్ష్మి దేవస్థానం సభ్యులు వంకాయల మారుతీ ప్రసాద్, ఎమ్మెల్సీ కల్యాణి, నాయకులు కెకె.రాజు పాల్గొన్నారు. బిజెపి కార్యాలయంలోనూ రిపబ్లిక్ డే నిర్వహించారు.

ఇపిడిసిఎల్‌లో..

ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో సంస్థ సిఎమ్‌డి కె.సంతోషరావు జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఉత్తమ సేవలందించిన 62 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు బి.రమేష్ ప్రసాద్, డి.చంద్రం, ఎవివి.సూర్యప్రతాప్, సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఎవిఎల్.ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

పోర్టులో..

విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం పోర్టు స్టేడియంలో వేడుకలు నిర్వహించారు. పోర్టు ఛైర్మన్ కె.రామ్మోహన్‌రావు జెండాను ఎగరవేశారు. పోర్టు సిఐఎస్‌ఎఫ్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోర్టు స్కూలు విద్యార్థులు ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ ఛైర్మన్ దుర్గేష్ కుమార్ దూబె, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ పిఎస్.లింగేశ్వరస్వామి, సెక్రటరీ టి.వేణుగోపాల్ పాల్గొన్నారు.

వి సెజ్‌లో...

విశాఖపట్నం స్పెషల్ ఎకనామిక్ జోన్ ఈ ఆర్థిక సంవత్సరంలో మూడు త్రైమాసకాల్లో 125 శాతం వృద్ధి సాధించినట్లు వి సెజ్ జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్ రోషిణి తెలిపారు. గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.1,15,548 కోట్ల ఎగుమతులకు కృషి చేసిన పరిశ్రామాధిపతులను ప్రశంసించారు. వి సెజ్ సేవారంగంలో 30 శాతం వృద్ధిని సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో పార్టీ సమన్వయకర్త కెకె.రాజు ఆధ్వర్యాన గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్యామ్‌ప్రసాద్ జెండా ఎగురవేశారు. నాలుగో పట్టణ పోలీసుస్టేషన్, ద్వారకా పోలీసుస్టేషన్లలో జరిపిన వేడుకల్లో సిఐలు శ్రీనివాసరావు, సింహాద్రినాయుడు, సిబ్బంది పాల్గొన్నారు. సీతమ్మధారలోని నార్ల వెంకటేశ్వరరావు భవనంలో విజెఎఫ్ ఆధ్వర్యాన జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో విజెఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, సభ్యులు పాల్గొన్నారు.

పద్మ పూజిత వీల్స్ మార్ట్ ఆధ్వర్యాన దొండపర్తిలోని సంస్థ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధినేత బసవరాజు, ప్రతినిధులు సాయిబాబు, త్రినాథ్, కిరణ్ కుమార్, వినోద్, వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

సేవకు దక్కిన గౌరవం

ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రొఫెసర్, కెజిహెచ్ గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ వైఎల్.నరసింగరావు 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఆయన్ని పలువురు అభినందించారు. పాత నగరంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కనకమాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి, దేవాదాయ శాఖ విశాఖ జిల్లా సహాయ కమిషనర్ కె.శిరీష కూడా ప్రశంసా పత్రం స్వీకరించారు.

అవార్డు అందుకుంటున్న వైఎల్.నర్సింగరావు

స్టీల్‌ప్లాంట్‌లో సిఎమ్‌డి అతుల్‌భట్

ఇపిడిసిఎల్‌లో సిఎమ్‌డి సంతోష్‌కుమార్

హెచ్‌పిసిఎల్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రత్నరాజ్

వైజాగ్ పోర్టులో ఛైర్మన్ రామమోహనరావు

దువ్వాడ విసెజ్‌లో జెడిసి రోషిణి

గణతంత్ర సంబరాలు

ఉత్తమ ఉద్యోగికి పురస్కారం అందిస్తున్న కలెక్టర్, జెసి, ఎస్‌పి

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో గురువారం జరిగిన 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి శాఖలవారీగా పలు శకటాలను ప్రదర్శించారు. వీటిలో వైద్య ఆరోగ్యశాఖ శకటానికి ప్రథమస్థానం రాగా ద్వితీయస్థానం స్కిల్ డెవలప్మెంట్ శాఖ శకటానికి, తతీయ స్థానం జీవీఎంసీ స్వచ్ఛ సంకల్ప శకటం అందుకున్నాయి. ఏటికొప్పాక బొమ్మల ప్రాముఖ్యతను ప్రచారం చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతలపాటి వెంకటపతిరాజును కలెక్టర్ రవి పటాన్‌శెట్టి, జెసి కల్పనా కుమారి, ఎస్‌పి గౌతమి సాలి ఘనంగా సత్కరించారు.

జిల్లా అధికారులకు అవార్డులు

అనకాపల్లి జిల్లాలో ఉత్తమ అధికారులుగా గుర్తించి పలువురికి జిల్లా కలెక్టర్ రవిసుభాష్ పట్టన్‌శెట్టి ప్రతిభా పురస్కారాలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో ఎపిఇపిడిసిఎల్ నోడల్ ఆఫీసర్ ఎస్ రమణమూర్తి, డివిఇఒ పి మురళీధర్, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ జి రామారావు, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, జిఎస్‌డబ్ల్యుఎస్ నోడల్ ఆఫీసర్ ఎస్ మంజులవాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.హేమంత్, డిఆర్‌డిఎ పిడి లక్ష్మీపతి, మత్స్యశాఖ డిడి లక్ష్మణరావు, ఐ అండ్‌పిఆర్ డిఇ కె ఇంద్రావతి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీధర్, పంచాయతీరాజ్ ఇఇ కెవి నాయుడు, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, ఆర్‌అండ్‌బి ఇఇ రమేష్, ఆర్డబ్ల్యుఎస్ డిఇ నాగేశ్వరరావు, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి చాముండేశ్వరరావు, జిల్లా రవాణా శాఖ అధికారి ఎం వీర్రాజు, ఎపిఐఐసి ఎస్‌డిసిసి అనిత, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్

పద్మశ్రీ అవార్డు గ్రహీతకు కలెక్టర్, జెసి సత్కారం

వల్లభాపురం జ్యోతిఈశ్వరరావు అవార్డులు అందుకున్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు..

రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని పలు పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వీరిని జ్ఞాపకాలతో కలెక్టర్ రవి పటాన్శెట్టి సత్కరించారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో.....

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి గౌతమి సాలి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకల్లో అడిషనల్ ఎస్‌పి విజయ్ భాస్కర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి, క్రైమ్ సత్యనారాయణ రావు, డిఎస్‌పిలు బి సునీల్, కె.ప్రవీణ్ కుమార్, పి శ్రీనివాసరావు, పి నాగేశ్వరరావు, ఆర్ముడు రిజర్వుడ్ ఇన్‌స్పెక్టర్లు చంద్రశేఖర్ అప్పలనాయుడు, రామకృష్ణారావు, వెంకట్రావు, సతీష్ పాల్గొన్నారు.

రిపబ్లిక్ డే వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శన

కలెక్టరేట్‌లో జాతీయ పతకాన్ని ఆవిష్కరిస్తున్న జెసి

కలెక్టరేట్‌లో..

జిల్లా కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ కల్పనకుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక ఎఎంఎఎల్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ జి.జయబాబు, కరస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు, డైట్ కళాశాలలో కరస్పాండెంట్ దాడి రత్నాకర్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఎడిఆర్ డాక్టర్ పివికె.జగన్నాథరావు, తుమ్మపాల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. నెహ్రూ చౌక్ జంక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల, ప్రశాంతి నికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ జెండాను ఆవిష్కరించారు. గుడ్షఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో కరస్పాండెంట్ పాల్ ధర్మదాస్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా 28రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే శకటాలను, స్టాళ్లను డైట్ కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ ప్రారంభించారు.

ఉత్తమ బహుమతి అందుకున్న వైద్యఆరోగ్యశాఖ శకటం

జిఒ1 రద్దు చేయాలని నిరసన

అంబేద్కర్‌కు వినతిపత్రాల అందజేత

వడ్డాదిలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి -వడ్డాది: రాజ్యాంగ వ్యతిరేకమైన జిఒ1ని ఉపసంహరించుకోవాలని చోడవరం నియోజకవర్గ టిడిపి బత్తుల తాతయ్యబాబు డిమాండ్ చేశారు. గురువారం వడ్డాది ఎస్‌సి కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి టిడిపి శ్రేణులు వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపారు. జిఒ ఉపసంహరించుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా.తాతయ్యబాబు లోకేష్ పాదయాత్రను అడ్డుకునేందుకే వైసిపి ప్రభుత్వం చీకటి జిఒ తెచ్చిందన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు శిరిగిరిశెట్టి శ్రీరామమూర్తి, ఎ.కనక, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గొలుగొండ: జీవో 1ను రద్దు చేసి భారత రాజ్యాంగ చట్టాలను కాపాడాలని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర నాయకులు జి.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని చోద్యంలో 74వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహంకు పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం రాధాకృష్ణ మాట్లాడుతూ, ఒక్కొక్క దేశంలో ఉన్న రాజ్యాంగ చట్టాలను పరిశీలించి మన రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంపదను కొల్లగొడుతున్నా యన్నారు.ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వేరే పథకాలకు దారి మళ్లించడం సరికాదన్నారు. ఒక్కొక్క శాఖకు రావలసిన నిధులు, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు విస్మరించారన్నారు. రాజ్యాంగ చట్టాలకు విరుద్ధంగా పరిపాలన చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. విద్యార్థులు, యువజనలు, మేధావులు ఆలోచన చేసి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువజన నాయకులు పి.బాలరాజు, ఎల్.సత్యనారాయణ, బి.అప్పలనాయుడు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు విన్నవిస్తున్న అఖిల భారత యువజన సమాఖ్య నేతలు

నేటి నుంచి చెరుకు డబ్బుల చెల్లింపులు

ప్రజాశక్తి- చోడవరం : గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి గత ఏడాది డిసెంబర్ 13 నుండి 31వ తేదీ వరకు చెరకు సరఫరా చేసిన 4111 మంది రైతులకు టన్ను ఒక్కంటికి రూ.2500 చొప్పున రూ.ఏడు కోట్ల 32 లక్షలను ఈ నెల 27 నుంచి చెల్లిస్తామని ఫ్యాక్టరీ ఎండీ సన్యాసినాయుడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు ఖాతాల్లో చెరకు సొమ్ములను నేరుగా జమచేస్తామన్నారు.

నాయుడుబాబు సేవలు మరువలేనివి



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి అయ్యన్న, చలపతిరావు

ప్రజాశక్తి-చోడవరం : టిడిపి నాయకులు మాజీ ఎంపిపి అడ్డూరు గ్రామానికి చెందిన నాగిరెడ్డి వెంకటరమణ (నాయుడుబాబు)విగ్రహాన్ని గురువారం అడ్డూరు గ్రామంలో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు, పప్పల చలపతిరావు తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పార్టీ మండల అధ్యక్షుడిగా నాగిరెడ్డి వెంకటరమణ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు,టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్య బాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి మల్లునాయుడు, మాజీ ఎంపిపి వెంకట సత్యనారాయణ, పివిజి కుమార్, టిడిపి మండల అధ్యక్షుడు బొడ్డేటి నాగ గంగాధర్ పాల్గొన్నారు.

ఎన్‌టిపిసిలో ఎగిరిన జెండా

పరవాడ : మండలంలోని ఎన్‌టిపిసి సింహాద్రిలో 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సదన క్రీడా మైదానంలో జాతీయ పతకాన్ని సంస్థ సింహాద్రి గ్రూప్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను వీక్షించేందుకు దీపాంజలినగర్ టౌన్‌షిప్ వాసులు స్టేడియానికి చేరుకున్నారు. దేశభక్తిని ప్రతిబింబించేలా సాగే రిథమిక్ ప్లాటూన్ ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. బాలభవన్, బాలవతిక, బిబిపిఎస్ జిల్లా పర్షద్ స్కూల్‌కు చెందిన విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా జిజిఎం మాట్లాడుతూ దేశ నిర్మాణానికి స్వాతంత్ర్య సమరయోధుల కృషిని వివరించారు. ఏదైనా ఆర్థిక వ్యవస్థ వృద్ధికి విద్యుత్తు కీలకమైన అంశమని, 7,15,444 మెగావాట్ల జాయింట్ వెంచర్లతో సహ మొత్తం స్థాపిత సామర్థ్యంతో దేశంలోనే అతిపెద్ద

గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎన్‌టిపిసి సిజిఎం

విద్యుదుత్పత్తి సంస్థ ఎన్‌టిపిసి దేశానికి శక్తిని అందించడంలో పెద్ద బాధ్యతను కలిగి ఉందన్నారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు గ్రూప్ జనరల్ మేనేజర్ మెరిటోరియస్ అవార్డులు అందించారు. కార్యక్రమంలో సింహాద్రి హెచ్‌పి సంజయ్ కుమార్ సిన్హా, చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్ గోవిందరాజన్, జిఎం డి ప్రసాద్,. ప్రెసిడెంట్ అంజు సిన్హా, డిప్యూటీ కమాండర్, సిఐఎస్ఎఫ్ రుమా డి శర్మ పాల్గొన్నారు.

పోలీసుల రక్తదానం

ప్రజాశక్తి -అచ్యుతాపురం : జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. సిఐ వై.మురళీరావు స్వచ్ఛందంగా రక్తదానం చేసి పలువురిలో స్ఫూర్తి నింపారు. ప్రతి ఒక్కరూ రక్తదాన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఐ సన్యాసినాయుడు పాల్గొన్నారు

రక్తదానం చేస్తున్న సిఐ, ఇతర దాతలు

ఉత్సాహంగా కబడ్డీ పోటీలు

హోరాహోరీగా తలపడుతున్న క్రీడాకారులు

ప్రజాశక్తి -రాంబిల్లి : రాంబిల్లి పంచాయతీ కొండవారిపాలెం గ్రామంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి ఈ పోటీల్లో పది కబడ్డీ జట్లు పాల్గొంటున్నాయి. హోరాహోరీగా సాగుతున్న పోటీలను తిలకించేందుకు పెద్దసంఖ్యలో జనాలు తరలి వస్తున్నారు.

ఉత్తమ సేవలకు గణతంత్ర పురస్కారాలు

88వ రోజుకు దీక్షలు

ఆందోళన చేస్తున్న నిర్వాసిత మత్స్యకారులు

ప్రజాశక్తి -రాంబిల్లి : సమస్యల పరిష్కారానికి నాబ్ మెయిన్‌గేటు వద్ద మత్స్యకార జెఎసిఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షలు గురువారం 88వ రోజుకు చేరుకున్నాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమస్యలను పట్టించుకోలేదంటు నేవీ నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేశారు.. శారద, వరాహ, నదులలో వేటకు వెళ్లి జీవనాన్ని కొనసాగించే తమకు గేట్లు మూసివేత ద్వారా జీవనోపాధిని దూరం చేశారని ఎనిమిది గ్రామాల నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు

ప్రజాశక్తి -వడ్డాది : రిపబ్లిక్ డే సందర్భంగా వడ్డాది మేజర్ పంచాయతీ పారిశుధ్య కార్మికులు, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం సిబ్బందికి, రక్షితనీటి పథకం పంపు ఆపరేటర్లను .ఉప సర్పంచ్ దాడి సూర్యనాగేశ్వరరావు, కార్యదర్శి లోవరాజు నూతన వస్త్రాలు అందించారు. ఒక్కో కార్మికుడికి రెండు జతలు చొప్పున దుస్తులు వితరణగా అందించారు. పారిశుధ్య సిబ్బంది సేవలను అభినందించారు. ఎంపిటిసి కోరుకొండ లీలావతి రమణ, వార్డు సభ్యులు గరిగిపాటి బాలాజీ, అడపా వరహాలబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

లోకేష్ పాదయాత్ర జయప్రదానికి పూజలు

ప్రజాశక్తి- కశింకోట : టిడిపి జాతీయ టిడిపి కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా సాగాలని కోరుకుంటూ మండలంలోని చింతలపాలెం గ్రామంలో కసింకోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం శివాలయంలో ప్రత్యేక పూజలు, పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కాయల మురళీ, ఉగ్గిని రమణమూర్తి, ఎంపిటీ షేక్ దర్గా, నైనంశెట్టి రమణారావు కలగా సోమేశ్వర రావు, ఉల్లింగల రమేష్, జెర్రిపోతల నూకి నాయుడు పాల్గొన్నారు

గడపగడపకూ ఎమ్మెల్యే ధర్మశ్రీ

ప్రజాశక్తి- చోడవరం : అంబేరిపురంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తామని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. గురువారం గడపగడపకు కార్యక్రమంలో భాగంగాఎస్‌సి కాలనీలో కమ్యూనిటీ భవనాన్ని నూతనంగా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ గాడి కాసు, ఎంపీడీవో ఎస్డి శ్యామ సుందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడు వాక సత్యారావు, రిటైర్డ్ డి లెక్చరర్ ఎన్ దేముడు, ఎంపిటిసి నాగేశ్వరరావు, సూరిశెట్టి నాగ గోవిందు, బొడ్డేట సూర్యనారాయణ, ఓరుగంటి నెహ్రూ, దేవరపల్లి సత్య పాల్గొన్నారు.

ఆనందబాబుకు అభినందన


అభినందిస్తున్న డెయిరీ డైరెక్టర్లు, తదితరులు

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట :విశాఖ డెయిరీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆడారి ఆనందకుమార్‌కు గురువారం దుశ్శాలువా గజమాలతో డైరెక్టర్లు సత్కరించారు. తండ్రికి మించిన తనయుడిగా ఆనందకుమార్ హయాంలో విశాఖ డెయిరీ అభివృద్ధి జరుగుతుందని డెయిరీ డైరెక్టర్ సత్యనారాయణ, ఆశాభావం వ్యక్తం చేశారు..

అవార్డు అందుకుంటున్న కె.కోటపాడు ఎంపిడిఒ శచీదేవి

అవార్డు గ్రహీతలకు అభినందనల వెల్లువ

ప్రజాశక్తి- కె.కోటపాడు : గణతంత్ర వేడుక సందర్భంగా ఉత్తమ సేవలు అందించి పురస్కారాలు అందుకున్న అధికారులు, ఉద్యోగులపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అనకాపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో ఉత్తమ ఎంపిడిఒగా కె.కోటపాడు ఎంపిడిఒ కాండ్రేగుల శశిదేవి జిల్లా కలెక్టర్ రవిసు భాష్ నుంచి అవార్డు అందుకున్నారు. అలాగే గుల్లేపల్లి పంచాయతీ కార్యదర్శి సౌజన్య దేవి, బిసి హాస్టల్‌లో పనిచేస్తున్న సూరిశెట్టి నాగభూషణం జిల్లా కలెక్టర్ నుంచి అవార్డులు అందుకున్నారు. వీరితోపాటు కే కోటపాడు రైతు భరోసా కేంద్రంలో పనిచేస్తున్న బండారు వరహాలదొర ఉత్తమ వ్యవసాయ సహాయకులుగా జిల్లా నుంచి ఎంపిక కాగా, గుంటూరులో వ్యవసాయశాఖ ప్రత్యేక కమిషనర్ పి.హరికిరణ్ నుంచి అవార్డును అందుకున్నారు. అవార్డు గ్రహీతలను పలువురు అభినందించారు.

బుచ్చయ్యపేట: మండలంలో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న నాగఅప్పారావుకు గణతంత్ర పురస్కారం లభించింది. విశాఖలోని విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఇ మహేంద్రనాథ్ నుంచి అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా నాగఅప్పారావును పలువురు అభినందించారు.

మునగపాక రూరల్: గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండలంలో పలువురు అధికారులు, ఉద్యోగులకు పురస్కారాలు దక్కాయి. జిల్లాస్థాయి పురస్కారాలను అందుకున్న వారిలో ఎంపిడిఒ రవికుమార్, ఇఒపిఆర్డిఇ ఈశ్వరరావు, డిప్యూటీ తహసిల్దార్ వినయ్‌కుమార్, పిహెచ్‌సి వైద్యులు అనిల్ కుమార్, మహిళా పోలీస్ గంగాభవాని, ఎఎన్ఎం మరియారత్నం, డిజిటల్ అసిస్టెంట్ అనిత, వెల్ఫేర్ అసిస్టెంట్ మాధురి . ఎన్ఆర్ఇజిఎస్(సిఓ) హేమలత, పంచాయతీ సెక్రెటరీ వెంకట బుల్లిబాబు ఉన్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిసుభాష్ పట్టన్‌శెట్టి నుంచి ప్రతిభా పురస్కారాలు ందుకున్న వీరిపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

వడ్డాది : వడ్డాది మేజర్ పంచాయతీ పారిశుధ్య కార్మికుడు వి విజయ్‌కుమార్ బెస్ట్ క్లాప్ మిత్ర అవార్డు లభించింది. అనకాపల్లిలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకలలో జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి నుంచి అవార్డు ప్రశంసాపత్రం అందుకున్నారు.అనంతరం జిల్లా పంచాయతీ కార్యాలయంలో డిపిఒ శిరీషరాణి. ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమార్‌ను సర్పంచ్ కోరుకొండ కామలక్ష్మి, ఉప సర్పంచ్ సూర్య నాగేశ్వరరావు, ఇఒపిఆర్‌డిలోవరాజు అభినందించారు

దేవరాపల్లి : ఐఐఎం విశాఖపట్నం స్కిల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్‌లో ఫెలోషిప్‌గా పనిచేస్తున్న మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన అవుగడ్డ ఫణీంద్రనాయుడు గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా గణతంత్ర పురస్కారం అందుకున్నారు.

దేవరాపల్లి : జిల్లాస్థాయి ఉత్తమ తహశీల్దార్‌గా అవార్డు అందుకున్న ఎం.లక్ష్మి, 108 వాహనంలో ఉత్తమ సేవలందించిన జి.రామలక్ష్మి, బి.ఎస్.నాయుడు అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిసుభాష్ పట్టన్‌శెట్టి, జెసి కల్పనాకుమారి నుంచి ప్రతిభా పురస్కారం అందుకోవడంపై పలువురు అభినందిస్తున్నారు.

సబ్బవరం: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా జిల్లా కలెక్టర్ రవిసుభాష్ నుంచి పురస్కారాలు అందుకున్న ఎస్ఐ ఎల్.రమేష్, డిటి వెంకట అప్పారావులను పలువురు నేతలు, అధికారులు అభినందిస్తున్నారు.

ప్రజాశక్తి -నక్కపల్లి:అనకాపల్లిలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి చేతుల మీదుగా ఎంపీడీవో డి.సీతారామరాజు, ఎస్ఐ శిరీషలు పురస్కారాన్ని అందుకున్నారు. స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎంపీడీవో, ఎస్ఐలకు అభినందనలు తెలియజేశారు .

నర్సీపట్నంటౌన్ :ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఎం.ఆశాజ్యోతికి కలెక్టర్ అవార్డు అందజేశారు. ఆశాజ్యోతికి అవార్డు రావడంతో సహచర ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.

నర్సీపట్నం టౌన్ :నర్సీపట్నం డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఏఎస్పి ప్రవీణ్ కుమార్‌కు ప్రభుత్వం అవార్డును ప్రకటించింది. ఇటీవల ఆయనకు అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ కూడా లభించింది. ప్రవీణ్ కుమార్‌ను ఉద్యోగులు,జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, వైసిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లోచల సుజాత, గొలుగొండ ఎంపీపీ మణికుమారి, వైస్ ఎంపీపీ నాగమణి, ఎంపీపీ సుర్ల రాజేశ్వరి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

పాయకరావుపేట: సిఐ పాలిన అప్పలరాజు ఉత్తమ అవార్డును కలెక్టర్ అవార్డును అందజేశారు. అప్పలరాజును పాయకరావుపేట సర్కిల్ పరిధిలో ఎస్సైలు పి.రమేష్, జోగారావులు, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, రాజకీయ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు

రావికమతం: మండలంలోని తట్టబంద గ్రామ సర్వేయర్ లీలాధర్ కలెక్టర్ రవి పటాన్ శెట్టి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. లీలాధర్‌ను పలువురు ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు అభినందించారు.

అవార్డును అందుకుంటున్న ఆశాజ్యోతి

అవార్డు స్వీకరిస్తున్న ఫణీంద్ర

అవార్డును అందుకుంటున్న రావికమతం సర్వేయర్ లీలాధర్

సామూహిక అక్షరాభ్యాసాలు

ప్రజాశక్తి- కె.కోటపాడు : స్థానిక అయ్యన్న విద్యాసంస్థల్లో గురువారము వసంత పంచమి పర్వదినాన్ని పరిష్కరించుకొని చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో అయ్యన్న విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్‌కే ఖాసిం ఆధ్వర్యంలో అక్షరాభ్యాసాలు జరిగాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ అయ్యన్న విద్యాసంస్థలు క్రమశిక్షణకు మారుపేరు అని. గ్రామీణ ప్రాంతంలో తక్కువఫీజుతో కార్పొరేట్ స్కూలుకు దీటుగా నాణ్యమైన విలువలతో కూడిన విద్యాబోధన తమ విద్యాసంస్థల్లో అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి దాట్ల చంద్రశేఖర్ వర్మ, ప్రిన్సిపాల్. హరీష్, ఉపాధ్యాయులు సతీష్ పాల్గొన్నారు

చోడవరం : వసంత పంచమి సందర్భంగా విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్లో డైరెక్టర్ ఎంఎంకె రాజు దంపతులు ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసాలు జరిగాయి. ముందుగా రాజు దంపతులు హోమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జెర్రిపోతుల రమణాజీ పాల్గొన్నారు.

చోడవరంలో సామూహిక అక్షరాభ్యాసాల్లో చిన్నారులు, తల్లిదండ్రులు

దేవరాపల్లి : మండల కేంద్రంలోని ఉషోదయంలో వసంత పంచమి, సరస్వతీదేవి జన్మదినాన్ని పురస్కరించు148 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఉషోదయ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దాడ వెంకటరమణ సొంత నిధులతో. ప్రతి ఒక్కరికి పూజా సామాగ్రి, పలక, బలపం, బ్యాగు, సామాగ్రి అందించారు చిన్నారుల తల్లిదండ్రులు, వార్డుసభ్యుడు వేచలపు అప్పలనాయుడు పాల్గొన్నారు.

28న గవరపాలెం గౌరీపరమేశ్వరుల ఉత్సవం

ప్రజాశక్తి-. అనకాపల్లి : ఉత్తరాంధ్రలో పేరుగాంచిన గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఉత్సవం ఈనెల 28న నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు. గురవారం స్థానిక భీశెట్టి అప్పారావు కల్యాణ మండపంలో ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించి, కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ నెల 27న నిర్వహించనున్న సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు, ఇతర వివరాలను తెలిపారు.

ఉత్సవాల్లో మంత్రి అమర్నాథ్, ఎంపీ సత్యవతి, మాజీ మంత్రులు వీరభద్రరావు, కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే గోవింద సత్యనారాయణ తదితర రాజకీయ ప్రముఖులు, అధికారులు పాల్గొంటారన్నారు. సమావేశంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొణతాల సంతోష్ అప్పారావునాయుడు, కొణతాల శ్రీనివాసరావు, కొణతాల మహాలక్ష్మి నాయుడు, కొణతాల మురళీకష్ణ, కొణతాల వెంకట వరప్రసాద్, పెంటకోట వెంకట సత్యనారాయణ, పీవీ రమణ. మద్దాల శంకర్రావు, సూరిశెట్టి నరసింగరావు పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాట్లు, పోలీస్ బందోబస్తు కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.

వాడవాడలా త్రివర్ణ శోభ

-పలుచోట్ల జాతీయ జెండాల ఆవిష్కరణ- ఆకట్టుకున్న విద్యార్థుల విన్యాసాలు

కోటవురట్లలో జెండాను ఎగుర వేస్తున్న అధికారులు, నేతలు

అనకాపల్లి జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల వద్ద అధికారులు, నాయకులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

ప్రజాశక్తి-మాడుగుల:స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సివిఎస్ఎస్ శాస్త్రి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు విజ్ఞానాన్ని మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. గణతంత్ర దినంపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జయలక్ష్మి, అధ్యాపకులు షర్మిల, పైడిరాజు, రమణమూర్తి, సులోచన, రామ్‌కుమార్, నారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు

నక్కపల్లి :మండలంలోని గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల్ పరిషత్ కార్యాలయం వద్ద ఈఓపిఆర్‌డి వెంకటనారాయణ, వైసిపి కార్యాలయం వద్ద రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, సచివాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు, పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు స్వీట్స్, చాక్లెట్లు పంచి పెట్టారు. డిప్యూటీ కలెక్టర్‌గా ప్రమోషన్ పొందిన తహసీల్దార్ సుబ్రమణ్యం శాస్త్రి కు మండల పరిషత్ కార్యాలయం వద్ద వీసం రామకృష్ణ, ఎంపీపీ రత్నం, వైస్ ఎంపీపీ నానాజీ, అధికారులు వెంకటనారాయణ, డివిడి ప్రసాద్ తదితరులు ఘనంగా సత్కరించారు.

నర్సీపట్నం టౌన్:స్థానిక ఎన్టీఆర్ మినిస్ట్రీలోని గాంధీజీ విగ్రహం వద్ద లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ముఖ్యఅతిథిగా డిసిసిబి చైర్ పర్సన్ చింతకాయల అనిత భర్త సన్యాసిపాత్రుడు పాల్గొన్నారు. పాడుతా తీయగా విన్నర్ ధీరజ్ వందేమాతర గీతాన్ని ఆలపించాడు. ఈ సందర్భంగా సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ, నర్సీపట్నంకి చెందిన ధీరజ్ వందేమాతరం గీతానికి ఐదు చరణాలు జోడించి పాడటం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త వెలగ నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల: మండలంలో తహసిల్దారు జానకమ్మ, ఎంపీడీవో చంద్రశేఖర్, కోటవురట్ల కార్యదర్శి సుబ్రహ్మణ్యం, వెంకటాపురం ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు జెండాలను ఎగరవేశారు. జడ్పిటిసి సభ్యురాలు ఉమాదేవి, బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్ గణతంత్ర దినోత్సవ వేడుకల ప్రాముఖ్యతను విరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సోమశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

అవంతి కళాశాలలో

మాకవరపాలెం : స్థానిక అవంతి కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.మోహన్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అందరికీ -సమన్యాయం జరిగేటట్టు భారత రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. ఈ కార్యర్కమంలో బేసిక్ సైన్సెస్ శాఖాధిపతి డాక్టర్ శ్రీనివాసరావు, ఎన్‌సిసి కోఆర్డినేటర్ హరికృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలో తహసిల్దార్ ప్రసాద్‌రావు. ఎంపీడీవో అరుణశ్రీలు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పాయకరావుపేట:పాయకరావుపేట కనోసా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ పతాకాన్ని ప్రిన్సిపాల్ సిస్టర్స్ సోఫియా ఎగురవేశారు విద్యార్థుల పిరమిడ్స్ ఆకట్టుకున్నాయి. మండలంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ పార్వతి తాతారావు, జడ్పిటిసి లంక సూర్యనారాయణ, ఎంపీడీవో సాంబశివరావు పాల్గొన్నారు.

రోలుగుంట:మండలంలో ఎంపిడిఒ ప్రభాకరరావు, తహశీల్దార్ వెంకటేశ్వరరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నాగకార్తీక్ జాతీయ జెండాను ఎగురవేశారు. కేజిబివితోపాటు అన్ని పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు జరిగాయి. శరభవరం గ్రామంలో మండల ఉపాధ్యక్షులు సియాద్రి రాజుబాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

గొలుగొండ:మండలంలో తహశీల్దార్ ఆనందరావు, ఎస్సైలు నారాయణరావు, నారాయణరావు జెండాలను ఆవిష్కరించారు. కేడిపేట అటవీశాఖ కార్యాలయం వద్ద డిఆర్ఓ, ఎంపిడిఒ కార్యాలయం వద్ద డేవిడ్‌రాజు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మణికుమారి, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

రావికమతం:మండలంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకన్నబాబు, ఎంపీపీ పైలరాజులు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పరవాడ: మండల పరిషత్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకల్లో ఎంపిపి పైల వెంకటపద్మ లక్ష్మి శ్రీనివాసరావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వి ప్రకాష్‌రావు,. పోలీసు స్టేషన్లో సిఐ పి ఈశ్వరరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. దేశభక్తి గీతాలు ఆలపించారు, కార్యక్రమంలో ఎంపిడిఒ హేమసుందరరావు, వైస్ ఎంపిపి బంధం నాగేశ్వరరావు, సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, ఉప సర్పంచ్ బండారు రామారావు, తిక్కవానిపాలెం ఎంపటిసి సురాడ బంగారు రాజు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు రెడ్డి శ్రీనివాసరావు, కావలి రాజు, వార్డు మెంబెర్ పోతాల అప్పలనాయుడు, పైల హరీష్‌పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని మండల పరిషత్ వద్ద ఎంపిడిఒ సువర్ణరాజు, రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ ఎస్‌వి అంబేద్కర్, ఎస్ఐ కుమారస్వామి జాతీయ జెండా ఆవిష్కరించారు. దిబిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాసవి క్లబ్ ప్రతినిధులు, సుతపల్లి బద్రీనాథ్ ముమ్మిడిశెట్టి శ్రీనివాసరావు, ప్రకాష్ సమకూర్చిన పెన్నులు, నోటు పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు.

చోడవరం : మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ తిరుమలబాబు, పోలీస్ స్టేషన్‌లో సిఐ శ్రీనివాసరావు, సుగర్ ఫ్యాక్టరీ వద్ద ఎండి సన్యాసినాయుడు, కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి ఎస్.అరుణశ్రీ పంచాయితీ కార్యాలయం వద్ద ఇఒ నారాయణరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కశింకోట : మండల పరిషత్ వద్ద గణతంత్ర వేడుకల్లో ఎంపిడిఒ కొంకి అప్పారావు జెండాను ఆవిష్కరించారు. ఎంపిపి కలగా లక్ష్మి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు పెంటకోట జ్యోతి సర్పంచ్‌కలగా గున్నయ నాయుడు, మంత్రి జయరజనీ వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు సెయింట్ జాన్స్ స్కూల్‌లో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్ బత్తుల నోబెల్‌కుమార్, కరస్పాండెంట్ బత్తుల అనురాధ, హెడ్ ఇన్‌చార్జి రూపానంద్, ప్రిన్సిపాల్ మహేష్ పాల్గొన్నారు తాళ్ళ పాలెంలో ఎంపిటిసి లగిశెట్టి భవానీ, లగిశెట్టి గణేష్ కార్యదర్శి వెంకటలక్ష్మీ పాల్గొన్నారు

పాయకరావుపేటలో విద్యార్థుల విన్యాసాలు

దేవరాపల్లిలో విద్యార్థుల విన్యాసాలు

కె.కోటపాడు : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిఇఒ శచిదేవి, తహశీల్దార్ కార్యాలయం వద్ద డిటి రమేష్ బాబు, స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్టర్ వెంకటేశ్వరరావు జాతీయ జెండాలను ఎగుర వేశారు. చౌడువాడ, కే కోటపాడు, ఎ. కోడూరు తదితర గ్రామాల పాఠశాలలు, సచివాలయాల వద్ద హెచ్‌ఎంలు, సచివాలయకార్యదర్శుల ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు జరిగాయి.

మునగపాక రూరల్: ప్రజాపరిషత్తు, తహశీల్దార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామపంచాయతీ, ప్రాథమిక సహకార సంఘం , గౌతమీ పఠన మందిరం, గ్రామీణ యువజన మందిరం, జిల్లా పరిషత్తు పాఠశాలలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

దేవరాపల్లి : ఎ.కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం వై. స్వర్ణలత ఆధ్వర్యంలో విద్యార్థులు త్రివర్ణ పతాకంతో విద్యార్థుల అద్భుత విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చింత సత్య వెంకటరమణ, జి. సంధ్యారాణిపాల్గొన్నారు.

అచ్యుతాపురం : మండల పరిషత్ వద్ద ఎంపిడిఒ విజయలక్ష్మి, పోలీస్‌స్టేషన్ వద్ద సిఐ వై.మురళీరావు, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ వై.శ్రీనివాసరావు, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. స్వామి వివేకానంద వికలాంగుల యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిపారు. వికలాంగులకు కృత్రిమ అవయవాలను అధ్యక్షులు మెరుగు నూకరాజు అందజేశారు.

సబ్బవరం : మండల పరిషత్ వద్ద ఎంపిడిఒ రమేష్‌నాయుడు, తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి. సత్యనారాయణ, పోలీస్‌స్టేషన్ వద్ద సిఐ పి.రంగనాథ్, దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం లో ఉపకులపతి ప్రొఫెసర్. ఎస్. సూర్యప్రకాష్, స్థానిక అంబేద్కర్ గురుకులంలో ప్రిన్సిపాల్ కె. విజయకుమార్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ డి. ప్రసాదరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపిపి సూర్యకుమారి రామునాయుడు, జెడ్‌పి వైస్‌చైర్మన్ తుంపాల అప్పారావు, ఎంఇఒ ఎస్.అప్పల రాజు, ఇఒపిఆర్‌డి మహేష్, వైసిపి నేతలు కోటాన రాము, సబ్బవరపు ముత్యాల నాయుడు, సాలాపు వెంకటేశ్వరరావు, బంతికోళ్ల పద్మ పాల్గొన్నారు.

పోడు భూముల సర్వే ప్రారంభం

త్వరలో పట్టాలు మంజూరు : వైస్ ఎంపిపి ఆదినారాయణ

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని చోద్యం పరివాహక ప్రాంతంలో 120 కుటుంబాల కొండపోడు భూములకు సంబంధించి పట్టాల మంజూరు కోసం గురువారం సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి సుర్ల ఆదినారాయణ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కొండు పోడు భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు మంజూరు చేయాలని ఆదేశాలతో నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ సూచనలతో ఈ సర్వే చేపట్టడం జరిగిందన్నారు. సర్వే చేసి త్వరలో పట్టాలు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కార్పొరేషన్ డైరెక్టర్ బొందల రాజు, చోద్యం గ్రామ వైసిపి అధ్యక్షులు పోతల సత్యనారాయణ, సర్వేయర్ చినబాబు తదితరులు పాల్గొన్నారు.

సర్వేను ప్రారంభిస్తున్న వైస్ ఎంపిపి

రైతులకిచ్చిన హామీలను నెరవేర్చాలి

అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో స్కూటర్, ట్రాక్టర్ ర్యాలీ

టాక్టర్ల ర్యాలీ చేపడుతున్న సంఘాల నేతలు

ప్రజాశక్తి -అనకాపల్లి : ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే నెరవేర్చాలని, విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ఎఐకెసిసి పిలుపుమేరకు దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా గురువారం ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా అనకాపల్లి అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ట్రాక్టర్, స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. కార్మిక కర్షక నిలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ, ఆర్టీసీ కాంప్లెక్స్, నెహ్రూ చౌక్ జంక్షన్, రామచంద్ర థియేటర్, గుండాలు వీధి జంక్షన్, అండర్ బ్రిడ్జి, రైల్వే స్టేషన్, రింగ్ రోడ్డు, చిన్న నాలుగు రోడ్ల జంక్షన్ మీదుగా తిరిగి నెహ్రూ చౌక్ చేరుకుంది. రైతు సమస్యలపై నినాదాలు చేస్తూ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, గిట్టుబాటు ధర చట్టం తేవాలని, రైతు ఉద్యమంలో చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, విద్యుత్ సంస్కరణల బిల్లు ఎత్తివేయాలని, మోటారు పంపుసెట్లకు మీటర్లు బిగించ వద్దని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో రైతు సంఘాల నాయకులు కర్రి అప్పారావు, ఆళ్ల మహేశ్వరరావు, మోహనరావు, కొరిబిల్ల శంకరరావు మాట్లాడుతూ రైతు ఉద్యమంలో మోడీ ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పాలు లీటర్‌కు అదనంగారూ.10 చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం రూ. నాలుగు రాయితీ ఇవ్వాలని, 60 ఏళ్లు నిండిన రైతులకు రూ.ఐదు వేలు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు భూ యజమానితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అర్హులైన రైతులందరికీ రైతు భరోసా, బీమా సౌకర్యం కల్పించాలన్నారు. సిఐటియు నాయకులు ఆర్ శంకర్రావు, జి కోటేశ్వరరావు, గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కార్మిక కర్షక ఐక్యతతో ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను గద్దె దింపాలన్నారు. చేతి వత్తి సంఘాల నాయకులు గంట శ్రీరామ్, కవులు రైతు సంఘం నాయకులు కే రామ సదాశివరావు, ఆళ్ల మహేశ్వరరావు మాట్లాడుతూ భూసర్వేలో లోటుపాట్లను సరిదిద్దాలని, ల్యాండ్ పోలింగ్ పేరుతో పేద రైతుల నుంచి భూసేకరణ ఆపాలని కోరారు ఇప్పటికే తీసుకున్న భూములకు నష్టపరిహారం చెల్లించాలని, ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 5న ఢిల్లీలో పార్లమెంటు వద్ద జరిగే రైతు కార్మిక వ్యవసాయ కూలీల మహాప్రదర్శనను విజయవంతం చేసేందుకు అనకాపల్లి జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న బాలకష్ణ

క్షమాభిక్షపై ఆరుగురు ఖైదీలు విడుదల

ప్రజాశక్తి - ఆరిలోవ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్ ప్రవర్తన కలిగిన ఆరుగురు ఖైదీలు గురువారం విశాఖ కేంద్రకారాగారం నుంచి విడుదలయ్యారు. రాష్ట్రంలో మొత్తం 19 మంది జీవితేతర ఖైదీలు విడుదలకు అర్హత సాధించారు. వీరిలో విశాఖ కేంద్రకారాగారం నుంచి ఆరుగురు ఖైదీలు ఉన్నారు. ఈ ఆరుగురికి విడుదల అర్హత పత్రాలను, ఇంతవరకు జైల్లో చేసిన పనికి వేతనాన్ని జైళ్ళ శాఖ ఐజి డాక్టర్ ఇండ్ల శ్రీనివాసరావు అందజేశారు.

జోన్ల వారీ నియామకాలకు సన్నాహాలు

- జైళ్ల శాఖ ఐజి డాక్టర్ ఇండ్ల శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఆరిలోవ : జైళ్ల శాఖలో జోన్‌ల వారీగా సిబ్బందిని నియమించే ప్రక్రియకు సన్నాహాలు చేస్తున్నట్టు రాష్ట్ర జైళ్ల శాఖ ఐజి డాక్టర్ ఇండ్ల శ్రీనివాసరావు తెలిపారు. ఇప్పటివరకు జైలు శాఖలో నియామకాలు ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం జరుగుతుండటంతో సిబ్బంది రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా విధులు నిర్వర్తించాల్సి వస్తుందని, దీని వల్ల కుటుంబాలకు దూరంగా ఉండి పనిచేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. జోనల్ వారీ నియామకాలు జరిగితే తమ ఊరికి, కుటుంబాలకు దగ్గరగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. బదిలీలు కూడా ఆయా జోన్ పరిధిలోనే ఉంటాయని తెలిపారు. జోనల్ వారీ నియామకాలపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్టు తెలిపారు. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

ముత్తంశెట్టికి జ్ఞాపికను అందజేస్తున్న కార్పొరేషన్ డైరెక్టర్లు

ఎమ్మెల్యే ముత్తంశెట్టికి సన్మానం

ప్రజాశక్తి -భీమునిపట్నం : వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్ల పదవీ కాలం పొడిగించిన నేపథ్యంలో కృతజ్ఞతగా స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు గురువారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో సన్మానించారు. ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మిన రామలక్ష్మణరావు, యాత కార్పొరేషన్ డైరెక్టర్ బాడితబోయిన రాములప్పడు, శిష్టకరణ, దాసరి కార్పొరేషన్ల డైరెక్టర్లు కె.చంద్రమౌళి, కె.గౌరి, పద్మశాలి సేవా సంఘం ప్రతినిధులు మాదాబత్తుల గురునాథ్, శ్రీరాములు, జోగ అప్పారావు, శంకర్ తదితరులు ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు జ్ఞాపిక అందజేశారు.

రక్తదానం చేసిన నారాయణరావు

రోటరీ క్లబ్ ఆధ్వర్యాన

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: స్థానిక తుని రోడ్‌లోని వాసవి కళ్యాణమండపంలో రక్తదాన శిబిరాన్ని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సుతాపల్లి అప్పలరాజు ప్రారంభించారు. ముందుగా స్థానిక వ్యాపారవేత్త వెలగా నారాయణరావు రక్తదానాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది దాతలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ, ఒక్క వ్యక్తి రక్త దానం చేస్తే ముగ్గురుకి ప్రాణదానం చేసినట్లేనన్నారు. సంవత్సరంలో రెండుసార్లు రక్తదాన శిబిరాలు రోటరీ నిర్వహించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధి ఫణి, పచ్చిగొల్ల నారాయణరావు, దేవత కామేష్, జేవి రాజకుమార్, పి.తాతాజీ, వి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎంవిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-రోలుగుంట: మండలంలోని శరభవరం పంచాయతీలో ఎంవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రముఖ వాణిజ్య వ్యాపారవేత ముత్యాల వెంకటేశ్వరరావు సందర్శించారు. ముత్యాల వెంకటేశ్వరరావుకి స్థానిక సర్పంచి చంద్ర ఆధ్వర్యంలో వివిధ గ్రామాల వచ్చిన వారు ఎంవిఆర్‌కు పూలతో స్వాగతం పలికారు. ఈ శిబిరానికి శరభవరం, కొంతలం, పాపంపేట, వడ్డీప, రత్నంపేట, ఆర్ల, బిబి.పట్నం, ఎంకె.పట్నం, రాజన్న పేట, సింగరాజుపేట, పెద్దపేట, జోగంపేట, బుచ్చంపేట, గదబూరు, నాయుడుపాలెం పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చారు. మధ్యాహ్నం ఉచిత భోజనం ఏర్పాటు చేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు ఆర్థిక సహాయంతో వైజాగ్ మెడికవర్ హాస్పిటల్ స్పెషలిస్ట్ డాక్టర్ల బృందంతో అన్ని రకాల వ్యాధులకు వైద్యం అందించారు. ఎంవిఆర్ తనయుడు సతీష్ సంజుబాబు దగర ఉండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో శరభవరం సర్పంచ్ చంద్ర, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంవిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ముత్యాల వెంకటేశ్వరరావు

శ్రీ సాయి విజయలక్ష్మి మెడికల్ సెంటర్ ఆధ్వర్యాన..

ప్రజాశక్తి -రావికమతం: మండలంలోని మేడివాడ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అభయ ఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవం సందర్భంగా కీర్తిశేషులు పతివాడ చిన్నం నాయుడు జ్ఞాపకర్థం రావికమతం శ్రీ సాయి విజయ లక్ష్మి మెడికల్ సెంటర్ డాక్టర్స్ అమర్‌నాథ్, నారాయణరావు, ధనుంజయ అధ్వర్యంలో గురువారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపు ఆర్గనైజర్ డాక్టర్ అమర్నాథ్ మాట్లాడుతూ, పేద ప్రజలకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల రాజు, మండల వైసిపి నాయకులు కంచిపాటి జగన్నాధరావు, మాజీ జెడ్పీటీసీ ఆసరి గోవింద్, అను హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ నడుపురి దేముడు పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న వైద్యులు

హైస్కూల్‌లో పంచమి వేడుకలు

పూజలు చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-నక్కపల్లి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎమ్ రాణీలలిత ఆధ్వర్యంలో గురువారం సరస్వతీదేవి జయంతి సందర్భంగా శ్రీపంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపమాక వెంకన్న దేవస్థానం అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు సరస్వతి దేవి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులంతా బాగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని తెలిపారు. బాగా చదువుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, సత్యవతి, బాబూజీ అప్పారావు, కుందూరు రాజు, టి.వి.రమణ, సుందరరావు పాల్గొన్నారు.

28న నిరవధిక దీక్ష

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని ఆరిలోవ అటవీ ప్రాంతం రోడ్డు పనులు ప్రారంభించాలని ఈ నెల 28న జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద చేపట్టే నిరవధిక నిరాహారదీక్షను విజయవంతం చేయాలని ఆ పార్టీ గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు కోరారు. గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గొలుగొండ మండలం చీడిగుమ్మల, యర్రవరం నుంచి ఆరిలోవ అటవీ ప్రాంతం 3కిలో మీటర్ల మేర రోడ్డు అధ్వాన్నంగా ఉందని, దీనిపై పలుమార్లు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టడం జరిగిందన్నారు. అయినా ఫలితం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంపై చొరవ తీసుకోకపోవడం శోచనీయమన్నారు. మండల ఉపాధ్యక్షులు సలాదుల ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఈ రోడ్డు సమస్యపై అనేక పోరాటాలు చేశామని, పాలకులు పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపేట ఉప సర్పంచ్ లంక సత్యనారాయణ, సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, వీసం వెంకటేష్, బోయిన చిరంజీవి, ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అడవి రాజులబాబు పండగ

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని చీడి గుమ్మల, ఎర్రవరం గ్రామాల్లో ఈనెల 27న అడవి రాజులబాబు పండుగకు సర్వ సిద్ధం చేశారు. చీడిగుమ్మల, ఎర్రవరం పరిసర ప్రాంతాల ప్రజలు భక్తి శ్రద్ధలతో ఈ పండుగ ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.

గౌరీపరమేశ్వరుల నిమజ్జనం

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని చీడిగుమ్మల గ్రామంలో గౌరీ పరమేశ్వరుల నిమజ్జనం గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీగా ఊరేగించారు. సుమారు 50 కావిళ్ళతో తిను బండారాల సారెను ప్రజలు సమర్పించారు.

ఊరేగిస్తున్న భక్తులు